



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

సెప్టెంబర్ 18-24, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 31 | పేజీలు : 10


## రాష్ట్రస్థాయి ఎన్ఎస్ఎస్ అవార్డుల గ్రహీతలకు అభినందన



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకానికి రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు లభించాయి. ఈసందర్భంగా వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో బుధవారం అభినందించారు. మరింత ఉత్సాహంగా ఎన్ఎస్ఎస్‌లో భాగం కావాలని, జాతీయ స్థాయి అవార్డులు సాధించే దిశగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2019-20 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఎస్.హరనాథ్, ప్రోగ్రాం అధికారుల విభాగంలో

### 24న మచిలీపట్నంలో ప్రధానం చేయనున్న రాష్ట్ర ఎన్ఎస్ఎస్ విభాగం

సెయింట్ జోసఫ్ కళాశాల పిఓ డాక్టర్ కె.మానిక్య కుమారిలు, వలంటీర్ల విభాగంలో రాజమండ్రి గైట్ ఫార్మశీ కళాశాల నుంచి సి.హెచ్ శివ శంకర్, కె.నిర్మల హైమలు అవార్డులకు ఎంపిక య్యారు. 2021-22 సంవత్సరానికి పోగ్రాం అధికారుల విభాగంలో విజయనగరం ఎం.ఆర్ కళా శాల పిఓ జి.చంద్ర శేఖర్, డాక్టర్ వి.ఎస్ కృష్ణా కళాశాల పిఓ డాక్టర్ వి.రత్న భారతి, వలంటీర్ల విభా గంలో బి.ఏంజిలీనా భాస్కర్‌లు అవార్డులకు ఎంపిక య్యారు. ఈ నెల 24న మచిలీ పట్నంలో జరిగే కార్య క్రమంలో వీరికి అవార్డులను బహూకరిస్తారు. కార్యక్రమంలో ఏయూ ఎన్ఎస్ఎస్ ఇటిఐ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి.రామచంద్ర రావు పాల్గొన్నారు.

## విజయనగరం మాజీ ఎంపీ
## బొత్స జాన్సీకి ఏయూ డాక్టరేట్

- ఉత్తర్వులు అందజేసిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థిని, మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ప్రస్తుత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి, బొత్స జాన్సీ లక్ష్మికి ఏయూ డాక్టరేట్ లభించింది. సెప్టెంబర్ 19న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. న్యాయ కళాశాల ఆచార్యులు డి.సూర్యప్రకాశ రావు పర్యవేక్షణలో న్యాయ శాస్త్రంలో 'విమెన్ ఎంపవర్‌మెంట్ త్రూ పంచాయత్ రాజ్ ఇన్ ఇండియా– ఏ సోషియో లీగల్ స్టడీ విత్ రిఫరెన్స్ టు నార్త్ ఆంధ్ర' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. గతంలో బొత్స జాన్సీ లక్ష్మి ఏయూ తత్వశాస్త్ర విభాగంలో పరిశోధన జరిపి డాక్టరేట్‌ను సాధించారు.

## ఏయూలో జియో డైవర్సిటీ ప్రదర్శన





## ఆకట్టుకున్న శిలాజాల ప్రదర్శన

### ప్రారంభించిన రెక్టార్ ఆచార్య కె.సమత

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించే విధంగా ప్రదర్శన ఏర్పాటు చేయడం మంచి పరిణామమని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శనివారం ఉదయం ఏయూ జియాలజీ విభాగంలో ఏయూ, ఇంటాక్ విశాఖ సంయుక్తంగా ఇంటర్నేషనల్ జియో డైవర్సిటీ దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన జియోలాజికల్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. విద్యార్థులతో కలసి ప్రదర్శన తిలకించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు నూతన ఆలోచనలను, సమున్నత ఆశయాలను కలిగించే విధంగా ఇటువంటి ప్రదర్శనలు నిలుస్తాయన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ అరుదైన మినరల్స్, శిలలు ఇక్కడ ప్రదర్శించడం, వివరించడం జరుగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లభ్యమైన అరుదైన శిలలు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం విద్యార్థులకు కల్పించడం జరుగుతోందన్నారు. ఇంటాక్ విశాఖ కన్వీనర్ డాక్టర్ డి.రాజశేఖర రెడ్డి మాట్లాడుతూయునెస్కో ప్రతీ సంవత్సరం అక్టోబర్ 6ని ఇంటర్నేషనల్ జియో డైవర్సిటీ డేగా ప్రకటించిందన్నారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించే విధంగా ఈ ప్రదర్శన నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం వీటితో సాధ్యపడుతోందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.






# ప్రతిభకు నిలయం ఏయూ

**డాక్టర్ నేతల మోహనరావు**, ఎంఎస్సీ, ఎంఫిల్, ఎం.ఎ ఎడ్యుకేషన్, పీహెచ్‌డీ,

**డైరెక్టర్ ట్రెజరీస్ అండ్ ఎకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఏపీ**



ఏయూలో 1984-86 ఎంఎస్సీ బోటనీ విద్యార్థులతో మోహనరావు



ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నుండి పీహెచ్‌డీ అవార్డు అందుకుంటున్న మోహన్‌రావు






**డాక్టర్ నేతల మోహనరావు,**
**ఎంఎస్సీ, ఎంఫిల్, ఎం.ఎ ఎడ్యుకేషన్, పీహెచ్‌డీ,**
**డైరెక్టర్ ట్రెజరీస్ అండ్ ఎకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఏపీ**

ఆంధ్ర విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థి డాక్టర్ నేతల మోహనరావు స్వగ్రామం పశ్చిమగోదావరి, మగల్తూరు మండలం కె.పి.పాలెం, ప్రాథమిక విధ్య సరిపల్లి గ్రామంలో అభ్యసించారు. అదే గ్రామంలోని జెడ్‌పీ హైస్కూల్లో 6–10 తరగతి వరకూ చదివారు. ఇంటరు, డిగ్రీ నర్సాపురం వై.ఎన్.ఎం డిగ్రీ కాలేజిలోనూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీలో(1984–86) పీజీ చేశారు. అనంతరం 1987–89 వరకూ ఏయూలో ఎడ్యుకేషన్ విభాగంలో ఎం.ఎలో 5వ ర్యాంకు సాధించారు. అలాగే బోటనీలో ఎంఫిల్ చేశారు. అనంతరం ఏయూ ఎడ్యుకేషన్ విభాగంలో 2021లో పీహెచ్‌డీ కూడా చేశారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఆయన పరిశోధనకు పర్యవేక్షకులుగా ఎడ్యుకేషన్ విభాగం ఆచార్యులు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య నిమ్మ వెంకటరావు వ్యవహరించారు.

**కుటుంబ నేపథ్యం :** డాక్టర్ మోహన్‌రావు తండ్రి సూర్యారావు, తల్లి భాగ్యవతి వీరంతా వ్యవసాయ కూలీలుగా పనిచేసేవారు. ఎంతో కష్టపడి ప్రతిభతో వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతూ సెలవుల్లో మోహన్‌రావు కూడా వ్యవసాయ కూలీగా వెళ్లి తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండేవారు. ఆయన ఇంటర్‌మీడియట్ జాయిన్ అవడానికి ఎంతో ప్రయాస పడాల్సి వచ్చింది. అప్పట్లో చదువకు స్వస్తి చెప్పాలనుకున్న సమయంలో హాస్టల్‌లో ఉన్న రామారావు అనే ఒక ఉద్యోగి తనను ఎంతగానో ప్రోత్సహించారు. తనకు ఒక జత దుస్తులు కొనిచ్చారు. అనంతరం ఆయన ప్రోత్సాహంతో ఇంటరులో జాయిన్ అయ్యారు. ఇప్పటికీ కూడా ఆయన సహాయం మర్చిపోలేనిది. ఉన్నత విద్యాను అభ్యసించిన నేను ప్రతి రోజు ఏయూలో ఉన్న వీఎస్ కృష్ణ లైబ్రరీలో పుస్తకాలు తీసుకొని 18 గంటలు చదివే వారు. రాత్రి 10 గంటల వరకూ(లైబ్రరీ క్లోజ్ చేసేవరకూ) లైబ్రరీలోనే ఉండి చదివే వారు. మోహనరావు ఈ స్థాయికి చేరుకొనేందుకు తనకు 1987లో వివాహం అయింది. సతీమణి నవోమి బీఏ బీఈడీ ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తున్నారు. కుమార్తె సృజన, అల్లుడు కూడా వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. రెండో కుమార్తె ఏయూలో బీటెక్ చేసి హైదరాబాద్‌లో కెనరా బ్యాంకు అధికారిగా పనిచేస్తున్నారు.



జిల్లా ట్రెజరీ ఆఫీసర్‌గా మోహనరావు

**ఉద్యోగ పర్వం :**1990లో గ్రూప్ –1లో ప్రతిభ సాధించి, ట్రైనింగ్ పూర్తి చేశాను. మచిలీపట్నం, బందర్‌లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1991లో ప్రమోషన్‌తో మరో విభాగానికి బదిలీ అయింది. పంచాయతీ రాజ్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా(జెడ్‌పీ సీఈఓ) 2012–14 వరకూ విజయనగరంలో పనిచేశారు. అదే సమయంలో హుదహుద్ వచ్చిన నేపథ్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం 2014లో విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ(అడిషనల్ ఫైనాన్స్)గా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత జీవీఎంసీ అదనపు కమిషనర్‌గా, విశాఖ జిల్లా ట్రెజరీ అధికారిగా, అనంతరం 2017లో ట్రెజరీ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ (హెచ్‌ఓడి) ఇన్‌ఛార్జిగా పనిచేశారు. పూర్తి స్థాయిలో అమరావతిలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ గా 2021లో ప్రమోషన్ బాధ్యతలు స్వీకరించాను. ప్రస్తుతం ఈ హోదాలో పనిచేస్తున్నాను.

**ఏయూ హాస్టల్‌లో అనుభవం**

ఏయూలో చదివేటప్పుడు శ్రీకృష్ణదేవరాయ హాస్టల్ రూమ్ నెంబర్ 123లో ఉండేవాడిని తన సహచర విద్యార్థి కాళిదాసు రంగారావు ప్రస్తుతం డీజీపీగా పనిచేస్తున్నారు. రంగారావు కూడా మంచి ప్రతిభగల విద్యార్థి, ఇద్దరం లైబ్రరీలో చదువుకొనే వాళ్లం. మాతో చదువుకొనే విద్యార్థులు 40 మంది ఉండేవారని, వారంతా ప్రతిభ గల వారేనని, ప్రస్తుతం వీరంతా ఉన్నతమైన ఉద్యోగాల్లో సెటిల్ అయ్యారని తెలిపారు. వీరిలో ముగ్గురు ఐఎఫ్ఎస్, ఐదుగురు గ్రూప్ –1 ఆఫీసర్స్, 15 మంది లెక్చరర్స్, ఐదుగురు విదేశాల్లో మంచి ఉద్యోగాలు చేస్తు న్నారని, మిగిలిన వారు బ్యాంకు ఉద్యోగులుగా ఉన్నారని తెలిపారు. ఈ బ్యాచ్‌ను గోల్డెన్ స్టార్ బ్యాచ్‌గా ఇప్పటికీ పిలుస్తారన్నారు.

బోటనీ డిపార్ట్‌మెంట్ విషయానికి వస్తే 9 మంది స్టార్ వార్స్ ఆచార్యులు ఉండే వారని, వారంతా ఉన్నత ప్రతిభ, క్రమశిక్షణ కలిగిన విద్య అందించిన ఘనత ఆచార్యులకు దక్కుతుందన్నారు. వారి ప్రోత్సాహం ఇప్పటికీ మర్చిపోలేమన్నారు. విభాగంలో ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ మంగ, ప్రొఫెసర్ సుబ్బారావు, ప్రొఫెసర్ ఉమామహేశ్వరి దేవి తదితరులు ఉండే వారని వీరంతా పాఠ్యాంశ బోధనలో ఎవరి ప్రత్యేకత వారికి ఉండేదన్నారు.

విద్యార్థులకు సూచన : సమయాన్ని వృథా చేసుకోకుండా కష్టపడి చదవాలని ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు సూచించారు. చదువును ఎవరూ దొంగిలించలేరని, చదువు ఎంతో గొప్ప స్థాయిలో నిలుపుతుందని, క్రమశిక్షణ ధైర్యం, ముందుకు సాగాలని, సూచించారు. ప్రతి విద్యార్థికి చదువులో ఉన్న కష్టం తెలుసుకోవాలి, అప్పుడే చదువు విలువ తెలుస్తుంది.

**ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా**

ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా పూర్వ విద్యార్థులు సంఘం సహకారంతో పనిచేస్తానన్నారు.



జీవీఎంసీ అదనపు కమిషనర్‌గా వార్డులు పర్యటిస్తున్న మోహనరావు



విజయనగరం జెడ్‌పీ సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ మోహనరావు

# పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి



- విభాగాలను పరిశీలించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి
- అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం
- విభాగాధిపతులు దృష్టి సారించాలని ఆదేశం

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంగీతం, నృత్య విభాగం, థియేట్ ఆర్ట్స్ విభాగం, జర్నలిజం, సోషియాలజీ, సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ తదితర విభాగాలను స్వయంగా పరిశీలించారు. పలు విభాగాలలో తరగతిగదులు, సమావేశ మందిరాలు నిరుపయోగంగా ఉండటం, నిర్వహణ లేకపోవడం వీసీ గమనించారు. సమావేశ మందిరాలు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే విధంగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

విభాగాలలో పనిచేసే పారిశుధ్య సిబ్బంది గదులను శుభ్రం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విభాగాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బంది తమ విధులను సరిగా నిర్వర్తించని పక్షంలో తమకు ఫిర్యాదు చేయాలన్నారు. వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విభాగాలను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం వీసీ ఇంజనీరింగ్ కళాశాలలో పలు భవనాలను పరిశీలించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఇంజనీర్ ఆచార్య ఆర్. శంక రావు, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి తదితరులు ఉన్నారు.





## ఈ వారం డాక్టరేట్లు

### భౌతిక శాస్త్ర విభాగంలో రామాంజనేయులకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** సాంకేతిక విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కొప్పినీడి రామాంజనేయులుకు భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ చంద్రమౌళి పర్యవేక్షణలో ఈ పరిశోధన పూర్తి చేశారు. ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ పరిశోధనకు ప్రోత్సహించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, తనకు గైడెన్స్ ఇచ్చిన ఆచార్య చంద్రమౌళికి కృతజ్ఞతలు తెలిపారు.

### కెమికల్ ఇంజనీరింగ్ లో శిరీషకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యా లయం కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధక విద్యార్థి గంపల ప్రసాద్‌కి డాక్టరేట్ వచ్చింది. ప్రొఫెసర్ వి. మీన, జాయింట్ రిసెర్చ్ డైరెక్టర్ డా.సి.హెచ్ ఇమ్మానుయేల్ రాజు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ప్రసాద్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ తన ఛాంబర్‌లోపీహెచ్‌డీ అవార్డు గ్రహీత గంపల ప్రసాద్‌కు ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

### సోషల్ వర్క్ విభాగంలో కమలకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగంలో కమలకు డాక్టరేట్ లభించింది. ఆచార్య కె. విశ్వేశ్వరరావు, ఆచార్య ఎ.బి.ఎస్.వి రంగారావుల పర్యవేక్షణలో వరుదు కమల చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేశారు. ఏయూ వీసీ ఆచర్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వరుదు కమలకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. ఈమెను విభాగం ఆచార్యులు, సహచర పరిశోధక విధ్యార్థులు కూడా అభినందించారు.



ఆంధ్రా యూనివర్సిటీ 2014-18 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మోటూరు వినీత్, పక్కి ప్రియాంక ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వినీత్ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గాను, ప్రియాంక ఫుల్ స్టాక్ ఇంజనీర్‌గాను హైదరాబాదులోని ఎల్‌ఎల్‌పి, బ్యూటిఫుల్ కోడ్ సంస్థలో పనిచేస్తున్నారు. వీరు 2014-18 లో ఆంధ్రా యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ చదివారు.

**– ఏయూ న్యూస్**

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని దిశ పోలీసు స్టేషన్ సీఐ నిర్మల అన్నారు. సెప్టెంబర్ 20న నగర పోలీసు కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఉత్తర్వుల మేరకు దిశ పోలీస్ స్టేషన్ ఏసీపీ డాక్టర్ ప్రేమ్‌కాజల్ నేతృత్వంలో దిశ పోలీసు స్టేషన్ సీఐ నిర్మల ఏవీఎన్ కాలేజి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, విమెన్స్ సేఫ్టీ, ఈవ్‌టీజింగ్ విమెన్ ట్రాఫికింగ్, పోస్కో, సైబర్ నేరాలు, లోన్ యాప్, దిశ యాప్ చట్టాలపై విద్యార్థులకు వివరించారు. దిశ యాప్ లేని విద్యార్థులతో ఇన్‌స్టాల్ చేయించి, రిజిస్టర్ చేయించి, దానిని ఎలా ఉపయోగించాలో వివరించారు.





## భూకంపాలు తట్టుకొనేలా నిర్మాణాలు చేపట్టాలి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** భూకంపాలను తట్టుకొనే విధంగా సాంకేతికతను జోడించి భవన నిర్మాణాలు చేపట్టాలని నేషనల్ సెంటర్ ఫర్ పీపుల్స్(అహమ్మదాబాద్) జాయింట్ డైరెక్టర్ రాజేంద్రదేశాయ్ అన్నారు. ఇంజనీర్స్‌డే పురస్కరించుకొని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ (ఎన్ఐడీఎం) న్యూ ఢిల్లీ, ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20న ఏయూలో వెబ్‌నార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజేంద్ర దేశాయ్ పాల్గొని మాట్లాడుతూ భూకంపాలను తట్టుకొనే విధంగా జరిగే నిర్మాణాలపై ఇంజనీరింగ్ విభాగంతో పాటు భవన నిర్మాణ సంస్థలకు కూడా అవగాహన పెరగాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ ఆచార్యులు సీఎన్‌వీ సత్యనారాయణ, ఎన్ఐడీఎం ఆచార్యులు డాక్టర్ అమీర్ ఆలీఖాన్‌తో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏయూలో పలు అభివృద్ధి పనులు

# పరిశీలించిన ఏయూ వీసీ



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం ఉదయం పరిశీలించారు. ఆర్ట్స్ కళాశాల పరిధిలోని విద్యార్థినులకు నూతన హాస్టల్ ఏర్పాటు చేస్తున్న భవనాన్ని పరిశీలించి, పనులు ప్రగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రవేశాలు త్వరలో పూర్తయి విద్యార్థినులు వర్సిటీకి రావడం జరుగుతుందన్నారు. పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనులను నిత్యం పర్యవేక్షించాలని రెక్టార్ ఆచార్య కె.సమతకు సూచించారు.

కార్యక్రమంలో విద్యవిభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, యూనివర్సిటీ ఇంజనీర్ ఆర్.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు శిక్షణ



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** యువతను సైనికులుగా తీర్చి దిద్దే విషయమై ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు ఆంధ్రా యూనివర్సిటీలో వారం రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపానెల్డ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఈటీఐ) ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. యువతకు మార్గ దర్శకం చేస్తూ సేవా కార్యక్రమాల్లో భాగం చేస్తారు. సమాజంతో అనుసంధానిస్తూ సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి బాటలు వేస్తారు. సాహస శిబిరాలు, జాతీయ సమైక్యత శిబిరాల్లో యువతను భాగం చేస్తూ నాయకత్వాన్ని వృద్ధి చేస్తారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు భవిష్యత్ తరానికి అవసరమైన సేవా సైనికులను తయారు చేసే చోదక శక్తిగా నిలుస్తారు.

**35మందికి శిక్షణ తరగతులు**

కొత్తగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులుగా బాధ్యతలు చేపట్టిన 35 మందికి శిక్షణ ఇస్తున్నారు. వీరిలో 24 మందిఏయూ పరిధిలో, ఐదుగురు జేఎన్‌టీయూ కాకినాడ, మరో ఐదుగురు ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో, ఒక్కరు గీతం విశ్వవిద్యాలయం నుండి వచ్చారు. ముందుగా జాతీయ సేవా పథకం ఆవిర్భావం, లక్ష్యాలు, చరిత్ర, తత్వం తదితర అంవాలపై సీనియర్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ దీక్షితులు విస్తృతంగా అవగాహన కల్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. పర్యావరణ పరిరక్షణ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాల నిర్వహణ, మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచడం, జాతీయ సమైక్యత, సాహస, రిపబ్లిక్‌డే వంటి ప్రత్యేక శిబిరాలకు వలంటీర్లను ఎంపిక చేసే విధానం, జీవన నైపుణ్యాలు, యువతను అత్యుత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల భూమిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో విత్త నిర్వహణ, రిపోర్టుల తయారీ, అకౌంట్స్ నిర్వహణ, ఫీల్డ్ విజిట్, స్వయం సహాయక బృందాలతో కలసి పనిచేయడం, రక్తదాన శిబిరాలలో యువతను భాగం చేయడం, జాతీయ అంతర్జాతీయ దినోత్సవాల నిర్వహణ, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలను సంబంధిత నిపుణులు విస్తృత స్థాయిలో వివరించారు.

ఏయూ లుక్స్
తెలుగు వార పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రా యూనివర్సిటీ
సమాచారం కోసం
ఏయూ లుక్స్ చదవండి

# ఘనంగా బోయి భీమన్న జయంతి వేడుకలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తెలుగు అధికార భాషా సంఘం హిందీ భవన్ సెమినార్ హాల్లో కళా ప్రపూర్ణ బోయి భీమన్న 111వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా బోయి భీమన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతర తుల్లిమెల్లి విల్సన్ సుధాకర్‌కు సాహితి పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ బోయి భీమన్న సామాజిక చైతన్యాన్ని ఆశించిన రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవి అన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన ఎన్నో పుస్తకాలను ఆయన తెలుగులోనికి అనువదించారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ తెలుగు కవులను, రచయితలను, సత్కరించడం ద్వారా యువతకు యువతకు మంచి సందేశం అందించిన వారమవుతామన్నారు. మారుమూల పల్లెలో దళిత పాలేరు ఇంటిలో పుట్టిన బోయి భీమన్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, పద్మభూషణ్‌తో పాటు ఎన్నో గౌరవ సన్మానాలు అందుకున్నారని కొనియాడారు. సాహితీ పురస్కారం తన చేతుల మీదుగా అందించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం బోయి భీమన్న సతీమణి హైమావతి చంవాణి ద్వారా తన సందేశాన్ని అందజేశారు. ఆయన జీవితంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్నారని తెలిపారు. బోయి భీమన్నపై మరిన్ని పరిశోధనలు జరపాలను ఏయూ వీసీని కోరారు. తెలుగు రచయిత తుల్లిమెల్లి విల్సన్ సుధాకర్ మాట్లాడుతూ భీమన్న జయంతి పురస్కరించుకొని తనకు సాహితీ పురస్కారం అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తదితరులు తుల్లిమెల్లి విల్సన్ సుధాకర్‌ను దుశ్శాలువలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిటైర్డ్ ప్రొఫెసర్ లోక్‌నాయక్ ఫౌండేషన్ ప్రతినిధి నల్ల బాబయ్య, ఆచార్య టి. శోభశ్రీ, ఆచార్య ఎన్.ఎ.డి. పాల్ అధికార భాషా సంఘం కార్యాలయం సిబ్బంది, హిందీ, తెలుగు, పాలిటిక్స్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**తెలుగు విభాగంలో......**

ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన పద్మభూషణ్ బోయిభీమన్న 111 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ బోయిభీమన్న అట్టడుగు స్థాయి నుండి పైకెదిగిన వ్యక్తి అని, తాను ఎదుర్కొన్న పరిస్థితుల నుండి సమాజాన్ని ఉద్ధరించాలనే లక్ష్యంతో రచనలు వెలువరించారని,తాను సమాజానికివ్వాలనుకున్న సందేశం కలకాలం ఉండాలన్న బలయమైన ఆలోచన, సమాజ పోకడ ఆయన రచనల్లో అడుగడుగునా ప్రతిఫలిస్తుందన్నారు.విశిష్ట అతిధిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తూ బోయభీమన్న పాలేరు నుండి పద్మశ్రీ వరకు ఎలా ఏదిగారో అవగతం చేసుకోవాలంటే ఆయన రచనలు చదవాలన్నారు.అలా చదివి ఎందరో తమ జీవితాలను మార్చుకున్నారని ఉన్నతాదికారులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి సేవ చేసారని ఆయన రచనల్లో అంత తీవ్రత ఉందని పేర్కొన్నారు.ఆయన ఒకవైపు ఆర్ష సంస్కృతిని ఆచరిస్తూనే మరొక వైపు అంబేద్కర్ భావజాలంతో సమాజాభివృద్ధి కై అభ్యుదయ దృక్పథంతో పదునైన రచనా పరంపర కొనసాగించి తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచాం న్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్న శేఖర్ , డాక్టర్ పెండ్యాల లావణ్య, ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి), పరిశోధక విద్యార్థులు,స్నాతకోత్తర విద్యార్థులు పాల్గొన్నారు.



# విపత్తు నష్టాన్ని నియంత్రించాలి

**విద్యార్థుల్లో విపత్తుల పట్ల అవగాహన కల్పించాలి**

**ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విపత్తుల వలన సంభవించే నష్టాన్ని వీలయినంతవరకు నియంత్రించాలని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం ఏయూ హెచ్‌ఆర్‌డిసి కేంద్రంలో విపత్తుల నిర్వహణపై నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకున్న ఆచార్యులకు ఆయన సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా, మానవ ప్రమేయంతో విపత్తులు సంభవించడం చూస్తున్నామన్నారు. విపత్తులు సంభవించినపుడు సన్నద్ధత, సత్వర స్పందన ఎంతో అవసరమన్నారు. ఈ అంశాలపై విద్యార్థులకు అవగాహన, తర్ఫీదును అందించాలని సూచించారు. తద్వారా విపత్తులు సంభవించిన సమయంలో వారు చురుకుగా స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాలు లేకుండా చూడటం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



వారం వారం
అనుబంధ కళాశాలల ప్రగతి

USHODAYA

ఈ వారం

ఉషోదయ డిగ్రీ కాలేజి, చోడవరం

# ప్రగతి పథంలో చోడవరం ఉషోదయ డిగ్రీ కళాశాల











ఏయూ న్యూస్ సెప్టెంబర్ ఆంధ్ర విశ్వ విద్యాలయానికి అనుబంధ కళాశాలగా చోడవరం ఉషోదయ డిగ్రీ కళాశాల కలిగిఉంది. ఈ కళాశాల ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రామీణ ప్రాంతమైన చోడవరంలో 2002లో ప్రారంభించారు. గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ఉన్న ఈ కళాశాల 2 ఎకరాల సువిశాల ప్రాంగణంతో పాటు, విద్యార్థులకు సరిపడా భవన సదుపాయం, మౌలిక సదుపాయాలు కలిగి ఉంది. అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ అధ్యాపకులతో క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన, ఉత్తమ విద్య, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ధ్యేయంగా కళాశాల నడుస్తోంది. నైపుణ్యాభివృద్ధి క్రీడలలో ప్రోత్సాహం, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఎన్ఎస్ఎస్, విద్యార్థులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, ఎన్‌సీసీ నేవీ వింగ్ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించే విధంగా శిక్షణ ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతం నుండి బస్సు సౌకర్యం లేనందున నాలుగు మండలాలకు సంస్థకు చెందిన 7 బస్సులు విద్యార్థులకు ఏర్పాటు చేసి కళాశాలకు తీసుకొచ్చి విద్యాభ్యాసం అందిస్తుంది. ప్రసిద్ధి చెందిన ప్రముఖులతో ఉపన్యాసాలు, కల్పించి, విద్యార్థులకు పరిజ్ఞానం పెంచే విధంగా తమ కళాశాల కృషి చేస్తుందని కళాశాల ఛైర్మన్ జె. రమణాజి, కరస్పాండెంట్ జె. కృష్ణ తెలిపారు. ప్రసిద్ధి చెందిన ప్రముఖులు, యండమూరి వీరేంద్రనాథ్, చుక్కా రామయ్య, జె.డి. లక్ష్మీనారాయణ ఉపాన్యాసాలు అందించారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా 15 సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించి, వందలాది మందికి రక్తదానం చేసిన ఘనత తమ కళాశాలకే దక్కిందని తెలిపారు. ఉన్నత విద్యలో చదివేందుకు తమ కళాశాల నుండి మంచి ర్యాంకులు సాధించిన ఘనత ఉందన్నారు. ఇక్కడ చదివిని విద్యార్థులు వందలాదిమంది ఉన్నతమైన స్థానాలు అధిరోహించారు.

## కళాశాలలో డిగ్రీ, సైన్స్ అండ్ ఆర్ట్స్ కోర్సులు

చోడవరం ఉషోదయ డిగ్రీ కళాశాలలో సైన్స్, ఆర్ట్స్ కోర్సులను గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. బి.ఎ(హిస్టరీ, ఎకనమిక్స్, జియోగ్రఫి, సోషల్‌వర్క్ తెలుగు, ఇంగ్లీషు) బీఎస్‌సి(మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ), బీకాం, బీకాం (కంప్యూటర్స్) బీబీఏ కోర్సులు అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్








మరిన్ని చిత్రాలు 6 పేజీలో





ఉషోదయ కళాశాలలో డిగ్రీ చదువుతున్న ప్రియవమ్ టాండ్ జాతీయ, అంతర్జాతీయ రోలర్ ఫిగర్స్ స్కేటింగ్‌లో బంగారు పతకాలు సాధించారు. అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బాలశక్తి పురస్కార అవార్డు అందజేశారు.





ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా ఏయూను సందర్శించిన ఉషోదయ విద్యార్థులు




నేషనల్ సెమినార్‌లో మాట్లాడుతున్న ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్



ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా ఏయూను సందర్శించిన ఉషోదయ విద్యార్థులు



ఉషోదయ విద్యాసంస్థల ఛైర్మన్ జె.రమణాజి, కరస్పాండెంట్ జె.కృష్ణ కుమారి



డాక్టర్ పి.వి.వి. ఎస్.ఎస్. కుమార్



డాక్టర్ ఎం.గంగరాజు, పి.హెచ్.డి



బిట్ 2కె19లో ముఖ్య అతిథిగా హాజరైన దొరై స్వామి






ఉషోదయ కాలేజిలో ఎన్‌సీసీ వింగ్



ఉషోదయ విద్యా సంస్థలలో ఎన్‌సీసీ వింగ్

# బాలల స్నేహపూర్వక సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## ఏపీ బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేశల అప్పారావు




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** బాలలే దేశ సంపద అని, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బాలలపై హింస వంటి సమస్యలు లేని, బాలల స్నేహపూర్వక(చిల్డ్రన్ ఫ్రెండ్లీ) సమాజానికి అంతా కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేశల అప్పారావు అన్నారు. జాతీయ సేవా పథకం ఇటిఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రోగ్రాం అధికారుల శిక్షణా కార్యక్రమంలో సెప్టెంబర్ 20న బాలల హక్కులపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రతి బాలుడికి, బాలికకు జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ హక్కు, స్వేచ్ఛగా అభిప్రాయాలను ప్రకటించే హక్కు ఉన్నాయని వాటిని కాపాడుకోవలసిన బాధ్యత సమాజంపై సమాజంపై ఉందని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు వారంతా బాలలేనని, వీరికి సంబంధించిన దత్తత, సరగోసి, యాచకవృత్తిలోకి దింపడం, పౌష్టికాహార లోపం, రక్షణ భద్రత లేకపోవడం, బాలలపై రోజురోజుకి పెరుగుతున్న అత్యాచారాలు, దోపిడి, బాల్య వివాహాలు, బాలకార్మికులుగా తయారు చేయడం, దివ్యాంగులైన పిల్లలకు పెన్షన్ సౌకర్యం లేకపోవడం, కార్పొరేట్ కళాశాలలో 25 శాతం ఉచిత విద్య అందించకపోవడం తదితర సమస్యలు ఎక్కడైనా కనబడితే బాలల హక్కుల కమిషన్ దృష్టికి తీసుకు రావాలన్నారు. సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారామ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో 40శాతం జనాభా, 18 సంవత్సరాల లోపువారేనని, వారి సమస్యలు అన్ని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ కిందకే వస్తాయన్నారు. అనంరతం కె. అప్పారావును, గొండు సీతారామ్‌ను ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో మహిళా సాధికారిత, యువజన సాధికారతపై యూజిసి మానవ వనరుల అభివృద్ధి శిక్షణా సంస్థ సంచాలకులు ఆచార్య ఎన్ఎడి పాల్ ప్రసంగించారు. బాలల అభివృద్ధికి ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, పౌష్టికాహారం పై డాక్టర్ సోనీ ప్రత్యేక తరగతులు నిర్వహించారు. అనంతరం ప్రోగ్రాం అధికారుల బృందాలుగా ఏర్పడి వివిధ అంశాలపై చర్చలు జరిపి, అధ్యయన పత్రాలను సమర్పించారు. ఇటిఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రామచంద్రరావను ఘనంగా సత్కరించారు.

# విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించండి

## రెక్టార్ ఆచార్య కె.సమత




ఏయూ న్యూస్, సెప్టెంబర్ : విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించే దిశగా కృషిచేయాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. బుధవారం ఏయూ జాతీయసేవా పథకం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రోగ్రాం అధికారుల శిక్షణ తరగతులు ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణలో భాగంగా నేర్చుకున్న విభిన్న అంశాలను కార్యరూపంలో చూపాలని సూచించారు. తద్వారా విద్యార్థులను భాగస్వాములను చేస్తూ సమాజ ఉపయుక్త కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. సేవ చేయాలనే ఆలోచన కలిగి ఉండటం ఎంతో ప్రధానమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ శిక్షణ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి.రామచంద్ర రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న ప్రోగ్రాం అధికారులకు సర్టిఫీకేట్లు ప్రధానం చేశారు.

# సామాజిక సేవలో యువతను భాగస్వామ్యం చేయాలి

## ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** యువతను సామాజిక సేవలో భాగం చేయాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శుక్రవారం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు నిర్వహణపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు అభ్యశిస్తున్న కోర్సుకు అనుగుణంగా దీనిని నిర్వహించాలని సూచించారు. తద్వారా విద్యార్థికి సమాజంలో, గ్రామంపై అవగాహన ఏర్పడుతుందన్నారు. సమాజ సమస్యలను తెలుసుకోవడం, వాటిని శాస్త్రీయ విధానంలో పరిష్కారాలను చూపడం వీలవుతుందన్నారు. బాధ్యత, నిబద్ధత వంటి లక్షణాలు యువతలో అలవడతాయన్నారు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో కలసి పనిచేయడం అవసరమన్నారు. మినీ ప్రాజెక్ట్ రిపోర్టును సైతం విద్యార్థి అందించాల్సి ఉంటుందన్నారు. కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలచే కమ్యూనిటీ సర్వీస్, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలలో ప్రతీ విద్యార్థి భాగం కావాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాలలు ఈ బాధ్యతను స్వీకరించాలన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త, హెచ్ఆర్‌డిసి సంచాలకులు ఆచార్య ఎన్.ఎ.డి పాల్ మాట్లాడుతూ యువతకు సమాజంపై అవగాహన, సమాజంతో అనుసంధానం చేసే విధంగా ఈ కార్యక్రమం నిలుస్తోందన్నారు.

# విద్యార్థుల కెరీర్‌కు పునాది ఇంటర్ విద్య

**● దళారులను నమ్మొద్దు ● విద్యార్థులకు నచ్చిన కోర్సుల్లోనే తల్లిదండ్రులు చేర్చాలి ● విద్యాప్రమాణాల పెంపే లక్ష్యంగా ఇంటర్ విద్య ● ఏయూ సహకారంతో క్రీడల్లో కూడా తర్ఫీదు ● శ్రీ రామానుజ విద్యామందిర్ కరస్పాండెంట్ డాక్టర్ శివరామ దత్తాత్రేయ**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులకు ఇంటర్ మీడియట్ విద్య కేరీర్‌కు పునాధి వంటిందని శ్రీరామనుజ విద్యామందిర్ కరస్పాండెంట్ డాక్టర్ శివరామ దత్తాత్రేయ అన్నారు. సెప్టెంబర్ 19న కళాశాలలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. నేటి సమాజం లో మద్యవర్తుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఆసక్తి గల కోర్సులు కాకుండా కల్లబొల్లి మాటలు చెప్పి ఇతర కోర్సుల్లో జాయిన్ అయ్యేలా చేస్తున్నారన్నారు. దీని వలన విద్యార్థులు ఆసక్తిగా చదవలేకపోతున్నారని, మార్కుల కోసం బట్టీ పట్టే విధానాన్ని అలవరచుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇష్టమైన కోర్సు ల్లో చేరి అంతే ఇష్టంగా చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. తల్లి దండ్రులు కూడా దళారులను నమ్మకుండా విద్యార్థుల ఆసక్తిని గుర్తించి, ఆ కోర్సుల్లోనే జాయిన్ చేయాలని తెలిపారు. నేటి సమాజంలో ఎక్కువ మంది ఇంజనీరింగ్ చేయాలనే ఆసక్తితో ఎంపీసీ మాత్రమే తీసుకుం టున్నారని దళారులు కూడా ఈ కోర్సులనే సిఫారసు చేస్తున్నారన్నారు. కాని భవిష్యత్తులో వైద్య వృత్తికి విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. విద్యార్థులను ఆసక్తిని బట్టి బైపీసీలో కూడా జాయిన్ చేయాలని సూచించారు.

విశాఖనగరంలో 2019లో శ్రీ రామానుజ విద్యామందిర్ కళాశాల ప్రారంభించామని తెలిపారు. తమ కాలేజికి అన్ని కోర్సులు నిర్వహిం చేందుకు అనుమతులు ఉన్నప్పటికీ నేటి సమాజంలో విద్యార్థుల ఆసక్తికి తగ్గట్టుగా ఎంపీసీ, బైపీసీ కోర్సుల ను మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల పరిమితికి మించి జాయిన్ చేసుకోకుండా కేవలం 100 మంది విద్యార్థులను చేర్చుకున్నామని తెలిపారు. నిపుణులైన ఫ్యాకల్టీని నియమించి ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ కనబరి చేందుకు చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. తరగతి గదికి 20 నుండి 25 మంది విద్యార్థులను మాత్రమే పరిమితం చేశామని, తద్వారా ప్రతి విద్యార్థి పైనా వ్యక్తిగతంగా శ్రద్ధ కనబరచి, వారు ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో గ్రహించి, ఆ సబ్జెక్టులో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇష్టంగా చదువుకొనే విద్యార్థులకు అంతే ఇష్టంగా పాఠాలు చెప్పే ఫాకల్టీని మాత్రమే ఈ కాలేజిలో ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది మొదటి బ్యాచ్ బయటకు వెళ్లారని తెలిపారు. మొదటి బ్యాచ్‌లో 96 మంది విద్యా ర్థులు కాగా ముగ్గురు బైపీసీ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఎంపీసీ విద్యార్థులందరికీ ఇంజినీరింగ్‌లో మంచి ర్యాంకులు వచ్చాయని తెలిపారు. 33 మంది విద్యా ర్థులు జాతీయ స్థాయి ఉత్తమ కళాశాలలతో పాటు, ఐఐటీ, ఎన్ఐటీ వంటి సంస్థలలో కూడా సీట్లు పొందారని తెలిపారు. అదే విధంగా ఇద్దరికి నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డిఏ)లో సీట్లు సాధించారని తెలిపారు. అదే విధంగా ముగ్గురు బైపీసీ విద్యార్థులు లాంగ్ టెర్మ్ నీటి కోచింగ్ కూడా ఇచ్చామని వారిలో ఒకరికి ఎంబీబీఎస్, మొరకరికి బీడీఎస్‌లలో సీట్లు సాధించారని పేర్కొన్నారు. శ్రీ రామానుజ విద్యామందిర్ లో విద్యార్థి విజ్ఞానం, విద్యా ప్రమాణల పెంపే లక్ష్యంగా ఇంటర్ విద్య భోదన అందిస్తున్నట్లు డాక్టర్ శివరామ దత్తాత్రేయ తెలి పారు. విద్యార్థుల ఉన్నత చదువుతో పాటు, ఉన్నత లక్ష్యాలు, ఉన్నత అవకాశాలు దిశగా శ్రీ రామానుజ విద్యా మందిర్ సేవాలాందిస్తుందన్నారు. ఇంటర్ విద్యతో పాటు జేఈఈ, నిట్ లకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఏయూ సహకారంతో విద్యార్థులను క్రీడాల్లో కూడా ప్రొచ్చహిస్తున్నట్లు తెలిపారు.

# వీఎస్ కృష్ణా కాలేజిలో ఉపాధి కోర్సులు ప్రారంభం

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** నగరంలోని డాక్టర్ వి.ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిడిలిట్ సంస్థ యం.ఓ.యు సంస్థ కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ కోర్సు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు ప్రారంభించారు. బెడ్‌షీట్, కుషన్ పైన డిజైన్లు, పపర్ వెయిట్ తయారీ, బాటిల్ ఆర్ట్స్, కాన్వాస్ పెయింటింగ్, పెన్ స్టాండ్ ఆర్ట్ తదితర ఉపాధి అవకాశాలున్నాయని తెలిపారు. విద్యార్థులను బ్యాచ్‌కి 30 మందిని ఎంపిక చేసి, శిక్షణ ఇవ్వనున్నట్లు ఐక్యూఏసీ కో - ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ లలిత తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చాడా శాస్త్రి, అకడమిక్ కో - ఆర్డినేటర్ పి.జయ, స్టాఫ్ క్లబ్ ప్రెసిడెంట్ సి.హెచ్ విష్ణుమూర్తి, సెక్రటరీ ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలో 54 మందికి ఉద్యోగాలు

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏడో సెమిస్టర్ చదువుతున్న పెట్రో కెమికల్స్, ప్లాస్టిక్స్ అండ్ పాలిమర్స్ ఆయిల్ టెక్నాలజీ తదితర బ్రాంచిలకు చెందిన 54 మంది క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణ పేర్కొన్నారు. కళాశాలలో సినర్జీస్, క్యాస్టింగ్స్, కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేపట్టారు. ఈ




కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వి.వీరబాబు, పి.తిరుపతి, జి.ఉమ, కె.అశ్విని పాల్గొన్నారు. కాగా ఎంపికైన విద్యార్థును అధ్యాపకులు సీహెచ్ జయ ప్రకాశ్‌రెడ్డి, కేబీవీఎస్ఎస్ కుమార్, బివి లక్ష్మణరావు అభినందించారు.

# ఏయూలో జియోడైవర్సిటీ ప్రదర్శన






ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఒక విభాగమైన జియాలజీ దేశంలోనే ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఈ విభాగం యూజీసీ 1972 గుర్తించింది. ఈ విభాగానికి యూజీసీ 1976-80, 1981-85, రెండు దశల్లో ఫెల్లో షిప్‌లు స్టడీ టూర్‌లు పరికరాల కొనుగోలుగు గ్రాంటు మంజూరు చేసింది. యుఎన్‌డిపి/యునెస్కో సహాయాన్ని పొందే అధికారం ఈ విభాగం కలిగి ఉంది. ఇక్కడ పరిశోధన చేస్తున్న విద్యార్థులు తీర ప్రాంత అధ్యయనాలు , చమురు పరిశ్రమల కోసం ఆధారిత పరిశోధనలు చెయ్యడం జరుగుతుంది. ఈ విభాగంలో ఎంఎస్‌సీ, జియాలజీ, ఎంఎస్‌సి ఇంటిగ్రేటెడ్ కోర్సులలో విద్యార్థులకు అడ్మిషన్ లభిస్తుందని జియాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ కె. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఇంటర్‌నేషనల్ జియో డైవర్సిటీ యునెస్కో, 2021 అక్టోబర్ 6న ప్రకటించింది. ఈ నేపథ్యంలో జియాలజీ విభాగం సెప్టెంబర్ 24న జియొలాజికల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అలాగే ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరావు విభాగం హెడ్ ఆచార్య సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనను ఆంధ్రా యూనివర్సిటీ, ఇంటెక్ సంయుక్తంగా నిర్వహించామని జియోడైవర్సిటీ నేపథ్యంలో విద్యార్థులు అవగాహన కల్పించే విధంగా నగరంలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులను ఈ ప్రదర్శనకు తీసుకు వచ్చి వారిలో బయోడైవర్సిటీ (ప్లాంట్స్, యానిమల్స్ తదితర ప్రాణమున్న జీవరాసులు) జియో బయోటెక్స్(ప్రాణం లేనివి కొండలు, సముద్రం, నదులు) ఈ ప్రదర్శనలో విద్యార్థులకు అవగాహన కల్పించామని, ఎడ్వైజర్ జియో హెరిటేజ్, విశాఖ చాప్టర్ ఇంటెక్ కన్వీనర్ జియాలజీ విభాగం పూర్వ ఆచార్యులు డాక్టర్ రాజశేఖరరెడ్డి తెలిపారు. ఈ ప్రదర్శన తిలకించేందుకు నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు తరలి వచ్చారు.




జియాలజీ విభాగంలో 10వేల రకాల రాళ్ళు, కెమికల్స్, మట్టినమూనాలు ప్రదర్శనలో ఉంచామని వ్యక్తిగతంగా వివిధ రకాల రాళ్లు సేకరించిన వెంకటేష్‌కు విభాగం హెడ్ ప్రొఫెసర్ కె. సత్యనారాయణరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ ప్రదర్వనలకు వివిధ పాఠశాలలకు సంబంధించిన 5వేల మందికి పైగా విద్యార్థులు హాజరై తిలకించారని, ఈ ప్రదర్శన తిలకించేందుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మూడు బస్సులు కూడా ఇన్‌టెక్ ఏర్పాటు చేసిందన్నారు.



ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్(ఇన్‌టెక్) 1984లో ఒక ఎన్‌జీఓగా ఏర్పాటైందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌తో పార్లమెంట్ చట్టం ద్వారా ఈ సంస్థ ఉద్భవించిందన్నారు. మానవాళికి ఉపయో గపడే వారసత్వ సంపద కంటికి కనిపించేది, కనబడనిది కూడా సంరక్షించే విధంగా తమ సంస్థ కృషి చేస్తుందని ఎడ్వైజర్ జియో హెరిటేజ్, విశాఖ చాప్టర్ ఇంటెక్ కన్వీనర్ జియాలజీ విభాగం పూర్వ ఆచార్యులు డాక్టర్ రాజశేఖరరెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది అక్టోబర్ 6న ఇంటర్నేషనల్ జియోడైవర్సిటీ నిర్వహించే విధంగా యునెస్కో ప్రకటించిందని, ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి ప్రదర్శనలు ముందుగానే నిర్వహిస్తున్నట్లుఉ తెలిపారు. అక్టోబర్ రెండున నేవల్ అది ,కారుల సహకారంతో ఎర్రమట్టి దిబ్బలు క్లీనింగ్, అదే విధంగా అక్టోబర్ 6న జియో హెరిటేజ్ వాక్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.





ఆధ్ర విశ్వ విద్యాలయం జియాలజీ విభాగంలో ప్రదర్శన ఏర్పాటు చేసి, పిల్లలకు అవగాహన కల్పించడం మంచి పరిణామమని, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఈ ప్రదర్శన ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం అలాగే విభాగం హెడ్ ప్రొఫెసర్ కె. సత్యనారాయణ ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రదర్శన ద్వారా విద్యార్థులకు రాక్స్, గురించి తెలియజెప్పే అవకాశం మాకు కలిగింది.

–చాయాప్రియాభవానీ
ఎంఎస్‌సీ, ఇంటిగ్రేటెడ్ జియాలజీ విద్యార్థి
ఆంధ్రా యూనివర్సిటీ






ఆధ్ర విశ్వ విద్యాలయం జియాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు నగరానికి చెందిన విద్యార్థులు హాజరయ్యారు. పిల్లలకు రాక్స్, మినరల్స్, కెమికల్స్ తదితర విషయాలు అవగాహన కల్పించాం. కోట్ల సంవత్సరాల నాటి శకలాల విషయం ఎంతో ఆశక్తిగా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రదర్శన ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంపై కృతజ్ఞతలు

భాగ్యశ్రీ
ఎంఎస్‌సీ, ఇంటిగ్రేటెడ్ జియాలజీ విద్యార్థి
ఆంధ్రా యూనివర్సిటీ



















# గురజాడ జయంతి వేడుకలు

## సిమ్మన్న విరచిత గురజాడ భాష గ్రంథం ఆవిష్కరణ

ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు 160 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మొదట తెలుగు ఆచార్యులు,పరిశోధక విద్యార్థులు,స్నాతకోత్తర విద్యార్థులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ మానసిక చికిత్స వైద్య నిపుణులు ,గురజాడ మునిమనవడు డా యం విజయగోపాల్ మాట్లాడుతూ తమ ముత్తాత గారు వ్యక్తిగతంగా బలహీనంగా ఉన్నప్పటికీ నిరంతరం విద్యను సమపార్జించే వారిని ,అనేక భాషల్లో ఉన్న సాహిత్యాన్ని అకళింపు చేసుకుంటూ సమాజ స్థితిగతులను అంచనావేసి రచనలు ప్రారంభించారని ఆయన రచనల్లో సమాజముద్ర స్పష్టంగా కనిపిస్తుందని ఏ రచయిత అయితే సమాజం గురించి పరితపిస్తారో ఆ రచనను ప్రజలు ఆదరిస్తారని అందుకే గురజాడ రచనలు పదికాలాలపాటు నిలిచి ఉన్నాయన్నారు.గౌరవ అతిథిగా విచ్చేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి బాల మోహన్ దాస్ మాట్లాడుతూ గురజాడ రచనలు ప్రజల భాషలో ,ప్రజల మాండలికాలలో రాయబడ్డాయని, సామాన్య మానవుల జీవన ఇతివృత్తాలను కథా వస్తువుగాగ్రహించి ప్రజల భాషలో రచనలు చేస్తే ఆ రచనలను ప్రజలు ఆదరిస్తారని అటువంటి రచనలు కలకాలం ప్రజల హృదయాలలో ముద్రవేసుకొని చిరస్థాయిని అందుకుంటాయన్నారు. కొంతమంది రచయితలు కేవలం కీర్తి కోసం ప్రాకులాడుతూ తాము రాసిన రచనే గొప్పదనే భ్రమలో కాలం గడుపుతారని అటువంటి రచనలు ప్రజల హృదయాలను చూరగొనవని అవి ఎక్కువ కాలం నిలవవని గురజాడ సమాజహితాన్ని కొరుకుంటూ మానవతావాద దృక్పథంతో,అభ్యుదయ భావజాలంతో, మూఢవిశ్వాసాలను నిరశిస్తూ, వేశ్యా లోలత్వాన్ని ఏండగడుతూ ప్రజలభాషలో రచనలు చేయబట్టే నేడు మహాకవిగా కొనియాడుతున్నారన్నారు.

మరొక విశిష్ట అతిథి గురజాడభాష గ్రంథకర్త ఆచార్య వెలమ సిమ్మన్న మాట్లాడుతూ గురజాడ భాష జీవద్భాష అని ప్రజల హృదయాల్లో నుండి వచ్చిన భాషయైన ప్రాంతీయ మాండలిక వైవిధ్యాన్ని తన రచనలో పొందుపరిచి కావ్య గౌరవాన్ని తీసుకువచ్చిన

మహానుభావుడు గురజాడ అని కొనియాడారు ఈరోజు ఆయన రచనలు సజీవంగా ఉండటానికి కారణం ప్రజల భాషలో రాయబడటమేనన్నారు. గురజాడ మానవత్వంతో దేశభక్తితో రచనలు చేశారని వారి కావ్యాలలో ఆనాటి సమాజ స్థితిగతులను, సామాజిక సమస్యలను ఎత్తిచూపుతూ మనిషి ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో అలతిఅలతి పదాలతో అనల్పమైన భావాన్ని ఇమడ్చి సులభశైలిలో రచన చేసారని, సామాన్యమానవుడు కూడ గురజాడ రచనలు చదువుకొని అర్ధంచేసుకునే స్థాయిలో ఉన్నాయంటే ఆయన వాడిన భాష ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఆయన రచనల్లో నూతనత్వాన్ని తీసుకురావడం కోసం భాషా ప్రయోగం చేశారని అంతకు ముందు కవులు భాషా ప్రయోగం చేసినా మాండలిక పదప్రయోగాన్ని వాడలేదని కాని గురజాడ సందర్భోచితంగా మాండలికాలు వాడి కావ్యానికి నిండుదనాన్ని తీసుకువచ్చారన్నారు.ఆత్మీయ అతిథిగా విచ్చేసిన సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి కన్నయ్య మాట్లాడు తూ గురజాడ భాషలోనే కాదు ఆయన అడుగుజాడల్లో నడవవలసిన ఆవశ్యకత నేటి విద్యార్థులు పై ఉందని, గురజాడ సాహిత్యం చదివితే ఆనాటి సమాజానికి ఈ నాటి సమాజానికి ఉన్న అంతరం తెలుస్తుందన్నారు. గురజాడ రచనలను అవగతం చేసుకున్నప్పుడే ఆ రచనా మాధుర్యం తెలుస్తుందని సమాజానికి ఎదురొడ్డి బడుగు బలహీన వర్గాల జీవన సమస్యలను తన కథల్లో నాటకాల్లో కావ్యాల్లో పొందుపరిచారని కొనియాడారు. మరొక ఆత్మీయ అతిథి ఆచార్య జి యోహాను బాబు మాట్లాడుతూ గ్రాంధిక భాష ఉధృతంగా ఉన్న కాలంలో వ్యవహారిక భాషా ఉద్యమాన్ని తన భుజస్కంధాల మీద వేసుకొని అనుకున్న లక్ష్యం సాధించారని , తెలుగు భాష విషయంలో గిడుగు గురజాలను విడదీసి చూడలేమని అన్నారు. అనంతరం ఆచార్య విలమలసిమ్మన్న రచించి న గురజాడ భాష అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు ఈ గ్రంథంపై డాక్టర్ బూసి వెంకటస్వామి సమీక్ష చేసూ ప్రజలు ఒకప్పుడు మాండలిక భాషలు మాట్లాడేవారని అందులో కొన్ని నూతనత్వాన్ని పొంది పండితుల భాషలుగా చెలామణి అయ్యి రాజాశ్రయాన్ని పొంది మాండలిక భాషల అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చా యని ఆ పండితుల భాషల్లో వెలువడ్డ గ్రంధాలు కాలక్రమంలో తమ అస్థిత్వాన్ని కొల్పోయే స్థితికి చేరుకు న్నాయని ఇది గ్రహించిన గురజాడ గ్రాంధికభాషను వదలి వ్యవహారిక భాష కు పట్టం కట్టాడని అందుకే ఆయన రచనలు అజరామంగా వెలుగొందుతూ సమాజ పునర్నిర్మాణానికి మార్గదర్శకమై నిలిస్తున్నాయన్నారు. ముఖ్యంగా గురజాడ తెలుగు భాషకు ఎనలేని సేవ చేస్తూ రచన కొనసాగించారని వారు రచనల్లో పాత్రోచిత భాషే కాకుండా మాండలిక పదప్రయోగం కూడా విశిష్టమైన స్థానాన్ని ఆక్రమించుకుందని ఈ విషయాన్ని సిమ్మన్న గురజాడభాష గ్రంథంలో వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డాక్టర్ అన్నం శెట్టి ఈశ్వరమ్మ ,డాక్టర్ కట్టపోగు రాజశేఖర్ ,డాక్టర్ పెంద్యాల లావణ్య ,డాక్టర్ శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి), పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# గాయత్రిలో ఘనంగా హిందీ దివస్



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఎంవీపీ కాలనీలో ఉన్న గాయత్రి విద్యా పరిషత్, డిగ్రీ, పీజీ(ఎ) సమా వేశ మందిరంలో సెప్టెంబర్ 21న హిందీ దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య నిర్మలా ఎస్ మౌర్య, పూర్వాంచల్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ వీర బహదూర్‌సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో పుట్టి, తల్లిదండ్రులు, తాత, ముత్తాతలు, సామాన్య ప్రజానీకం నుండి నేర్చు కున్న హిందీ భాష వీసీ గా ఒక ఉన్నత స్థానంలో కూచో బెట్టిందన్నారు. భాషా ద్వారా సంస్కృతి సంప్రదాయాలు నడవడిక, ఆచార వ్యవహారాలు, సామాజిక జీవన శైలి అలవడి మంచి వ్యక్తిత్వంతో రాణిస్తుందన్నారు. కబీర్, తులసీ దాస్, సూర్‌దాస్, రచ నల ద్వారా సామాజి క సేవ, ఆధ్యాత్మిక ఔన్నత్యం ప్రాప్తిస్తాయన్నారు. నేటి యువత హిందీ భాష ద్వారా చట్టాలను అవగాహన చేసుకో వడమే కాకుండా ఉపాధి కల్పనా అవకాశాలు అంది పుచ్చుకొని అభివృద్ధికి దోహదపడు తుందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆంధ్రా యూనివర్సిటీ హిందీ విభాగాధిపతి ఆచార్య ఎన్ సత్యనారాయణ భాష, సాహిత్యం, ఇష్టంతో చదవి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. కళాశాల యాజమాన్యం నుండి ఆచార్య డి. దక్షిణా మూర్తి, గాయత్రి విద్యా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ ఆచార్య ప్రగడ రాజగనపతి, సంయుక్త కార్యదర్శి ఆచార్య ఎస్.రజని, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆనంద్ అయ్యగారి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. అనిత, డాక్టర్ రమణి, హిందీ విభాగం నుండి అధ్యాపక వర్గం, సహాయక సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రత్యక్ష జ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వాలి : లిపిక రాత్





విద్యార్థులు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందే విధంగా వారిని ప్రోత్సహించాలని శ్రీ అరబిందో ఫ్రం ఇగర్ టు పోర్జ్ ఎహెడ్ ఇండియా ట్రస్ట్ సభ్యురాలు లిపిక రాత్ అన్నారు. గురువారం ఏయూ ఐఏఎస్ఇ కళాశాలలో విద్యార్థి ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. అరబిందో జీవితం మనస్సు తన స్వీయ వృద్ధితో మెరుగుపరచుకోవడం జరుగుతోందన్నారు. మనకు తెలిసిన అంశాల నుంచి తెలియని అంశాల వరకు మన అధ్యయనం సాగాలని సూచించారు. ధ్యానం చేయడం, ఏకాగ్రత పొందడంపై వివిధ సూచనలు చేశారు. ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ ఆనందం, ఆరోగ్యం, మంచి జీవనం అందరి లక్ష్యమన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం అరబిందోకు గౌరవ డాక్టరరేట్‌ను అందించి సత్కరించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు డాక్టర్ డి.నాగరాజ కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు పాశ్చాత్య సిద్ధాంతాల కలయికే గాంధీ ఆలోచనలు

## జర్మనీ గాంధీ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు డాక్టర్ క్రిస్టియన్ బార్టోల్ఫ్



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : గాంధేయ ఆలోచనలు తూర్పు మరియు పాశ్చాత్య సిద్ధాంతాల కలయిక అని జర్మనీలోని గాంధీ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు డాక్టర్ క్రిస్టియన్ బార్టోల్ఫ్ అన్నారు.ఈరోజు ఆంధ్రా యూనివర్సిటీ గాంధీయన్ స్టడీస్ సెంటర్లో మహాత్మాగాంధీపై ఆయన ప్రత్యేక ఉపన్యాసం చేశారు.హెన్రీ డేవిడ్ థోరో, జాన్ రస్కిన్, రాల్ఫ్ వాల్డో ఎమర్సన్, సోక్రటీస్ మరియు లియో టాల్స్టాయ్ వంటి పాశ్చాత్య ఆలోచనాపరులు గాంధీని ఎంతగానో ప్రభావితం చేశారని ఆయన అన్నారు.గాంధేయ పరిశోధకుడు డాక్టర్ చల్లా. కృష్ణవీర్ అభిషేక్ రచించిన "మహాత్మబాపుసింగ– భయం మరియు ద్వేషం లేని జీవితం" పుస్తకాన్ని డాక్టర్ బార్టోల్ఫ్ విడుదల చేశారు.మహాత్మాగాంధీ సిద్ధాంతాలను యువతలో ప్రచారం చేయాలని అధికార భాషా సంఘం చైర్మన్ ప్రొఫెసర్. యార్లగడ్డ .లక్ష్మీప్రసాద్ అన్నారు.గాంధీ కింగ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ గొల్లనపల్లి. ప్రసాద్ మాట్లడుతూ మహాత్మా గాంధీ తన శక్తివంతమైన అహింస మరియు శాంతి ద్వారా ప్రపంచ దేశాలను ప్రభావితం చేశారు అని అన్నారు. ఇంచార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. కిషోర్ బాబు మాట్లాడుతూ గాంధేయ అధ్యయన కేంద్రం ద్వారా గాంధేయ ఆలోచనలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆచార్య



నగరూణ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వి .బాలమోహన్దాస్, గాంధేయ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ చల్లా. రామకృష్ణ, ప్రొఫెసర్ హరనాథ్, ప్రొఫెసర్ శోభాశ్రీ, ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, ప్రొఫెసర్ కె విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు

# జాతీయ సాహస శిక్షణ శిబిరానికి ఏయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపిక




## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న జాతీయ సాహస శిక్షణ శిబిరానికి ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్ల నుండి 10 మంది వలంటీర్లతో పాటు ఒక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కూడా ఎంపికయ్యారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరనాథ్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం అక్టోర్ 3 నుండి డిసెంబర్ 10 వరకూ జరుగుతుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆపద సమయంలో వారిని వారు రక్షించుకొంటూ ఇతరులను ఎలా రక్షించాలి అన్న విషయంపై శిక్షణ పొందుతారని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో రివర్ క్రాసింగ్, రాక్స్ క్లైంబింగ్, ట్రెక్కింగ్, వాటర్ స్పోర్ట్స్ వంటి కోర్సులలో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. హరనాథ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లలో ధైర్యాన్ని పెంచే దిశగా ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణా శిబిరానికి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వలంటీర్లను ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు.

# ఇండోర్ స్టేడియంలో వాటర్ ప్యూరిఫైర్, బెంచీలు ప్రారంభించిన విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి






**ఏయూ న్యూస్, సెప్టెం బర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యు కేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఇండోర్ స్టేడి యంలో క్రీడాకారులకు శుభ్రమైన తాగు నీటి సౌకర్యం కల్పించేందుకు వాటర్ ప్యూరిఫైర్, క్రీడాకారులు కూచొనేందుకు అను వుగా స్టైన్‌లెస్ స్టీలు బెంచీలు విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ప్రతిరోజు షెటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న ఏయూ విద్యార్థులు, ఫ్యాకల్టీకి ఈ వాటర్ ఫిల్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే క్రీడాకారులు విశ్రమించేందుకు వీలుగు స్టైన్‌లెస్ స్టీల్ బెంచీలు కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయ మోహన్, వ్యాయామ విద్యా విభాగం ఉద్యోగులు, ప్రకాష్, ప్రసాద్, పాల్గొన్నారు.

# ఏయూ కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షురాలు డాక్టర్ ఎ. పల్లవికి పరిశోధకుల అభినందనలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ తొలి మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఎ.పల్లవికి వ్యాయామ విద్యా విభాగం పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు. వ్యాయామ విద్యావిభాగం హెడ్, ఏయూ ఆర్ట్స్ కళాశాలల విమెన్స్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎ. పల్లవి ఏయూ స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ చరిత్రలో మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. 13 మంది డైరెక్టర్‌లు ఎన్నిక కాగా డాక్టర్ పల్లవిని అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆర్ట్స్ కళాశాల చీఫ్ వార్డెన్ ఏయూ స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.విజయమోహన్ పరిశోధకులు అభినందనలు తెలిపారు.

# ఎయూ ఎస్‌డీఈ లో పీజీ ప్రొఫెషనల్ పరీక్షల నిర్వహణకు 34 సెంటర్లు ఏర్పాటు

## ఎస్‌డీఓ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. విశ్వేశ్వరరావు

**ఏయూ న్యూస్, సెప్టెం బర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం, పీజీ, ప్రొఫెషనల్ పరీక్షలు నిర్వహణకు నోటిఫికేషన్‌ను ఎస్‌డీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. విశ్వేశ్వరరావు విడుదల చేశారు. అభ్యర్థులు సెప్టెంబర్ 22 నుండి దరఖాస్తులు చేసుకోనేందుకు ఏయూవైబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, దరాఖాస్తు చేసుకొనేందుకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 18 వరకూ సమయం ఉందని, రూ.500 అపరాధ రుసుముతో అక్టోబర్ 22 వరకూ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రోజెక్టు రిపోర్టు అక్టోబర్ 18 లోగా దూర విద్యా కేంద్రానికి అందించాలని చివరి తేదీ ఫైన్‌తో నవంబర్ 1 వరకూ గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా 34 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్‌టిక్కెట్లను అక్టోబర్ 29న డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించామన్నారు. ఇతర వివరాలకు 0891-2844164 /2754966/2550223 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు.



# ఇంగ్లీషు విభాగంలో యాన్యువల్‌డే క్రీడా పోటీలు

## ప్రారంభించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. రాజేంద్ర కర్మార్కర్

**ఏయూ న్యూస్, సెప్టెం బర్ :** ఆంధ్ర విశ్వవిద్యా లయం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఇంగ్లీషు విభాగంలో యాన్యువర్సిరే సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు వ్యాయామ విద్యా విభాగం క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.రాజేంద్రకర్మార్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయా విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ పల్లవి, ఇంగ్లీషు విభాగం హెడ్ డాక్టర్ ఎన్ సోల్మన్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు.





# యువతను సేవలో భాగస్వామ్యం చేయాలి

## న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి : ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల వద్ద ఎన్ఎస్ఎస్ జెండాను ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి ఎగురవేసారు. అనంతరం విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సేకరించిన బట్టలను నగరంలోని వివిధ అనాధ ఆశ్రమాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య విజయలక్ష్మి మాట్లాడుతూ యువతను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సేవ చేయాలని ఆలోచన యువతలో కలిగించడం ఎంతో ప్రధానమన్నారు. ప్రజలకు, సమాజానికి ఉపయుక్తంగా ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం మంచి పరిణామమన్నారు. అనంతరం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, బ్లడ్ గ్రూప్ తెలియ జేశారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పల్లవి మాట్లాడుతూ అత్యవసర సమయాలలో రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలన్నారు. తమ రక్తగ్రూప్ తెలుసుకుని అవసరమైన సమయంలో రక్తదాతలుగా నిలవాలన్నారు.



కార్యక్రమంలో ఆచార్య ఎస్.సుమిత్ర, డాక్టర్ సీతామాణిక్యం, సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422